**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**
**తేదీ : 13 జనవరి, 2019.**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
అమరావతి.

**విషయం : విశాఖజిల్లా గాజువాక మండల పరిధిలో సిద్దార్ధ నగర్ ప్రాంతాన్ని 22–ఎ నుండి తొలగించాలని కోరుతూ ...**

Ref: Publication of draft Prohibited Properties U/S 22A(1)(a) list vide District Gazette No Dt 13-8-2014

**ఆర్యా!**

విశాఖపట్నం జిల్లా గాజువాక మండలం పరిధిలో సిద్దార్ధనగర్(జివిఎంసి 53వార్డుపరిధి) 1/5 సర్వేనెంబర్‌లో ఉన్న ప్రాంతాన్ని 22–ఎ పరిధిలోకి తీసుకొచ్చారు. 1989లో రాష్ట్రప్రభుత్వం బిహెచ్‌పివి ఎంప్లాయీస్ హౌస్‌బిల్డింగ్ సొసైటీకి ఎసి, ఎస్‌టి బలహీన వర్గాల కొరకు కేటాయించింది. ప్రభుత్వం ఆదేశించిన రేటు ప్రకారం మొత్తం 9 ఎకరాల భూమికి సభ్యులు డబ్బు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. మొత్తం “ఉడా” అనుమతి కూడా పొందారు. జివిఎంసి కూడా ఇంటి ప్లానులు మంజూరు చేశారు. మొత్తం 272ఇల్లు నిర్మించుకొని 30సం॥రాలనుండి ప్రజలు నివాసం ఉంటున్నారు.

1/5సర్వే నెంబర్‌ను 22–ఎ పరిధిలోకి తీసుకొచ్చి భూరిజిస్ట్రేషన్స్ నిలుపుదలచేశారు. యిది చట్టవిరుద్ధం. దీనివల్ల సిద్దార్ధనగర్‌లోని 272 కుటుంబాలు బ్యాంకుల నుండి రుణాలు పొందడానికి వీలుకావడం లేదు. ఇప్పటికే స్థానిక తహసీల్దారు ఆభూమి ప్రభుత్వమే కేటాయించిందని దానికి ప్రభుత్వం నిర్ణయించిన ధరప్రకారం భూమికి వారు ప్రభుత్వానికి డబ్బు చెల్లించారని కలెక్టర్ గారికి నివేదిక పంపించారు. అన్ని హక్కులు ఉండి, చట్టబద్ధంగా అన్ని రికార్డులు కలిగిఉన్న భూమిని 22–ఎ పరిధిలోకి తీసుకొచ్చి యిబ్బంది పెట్టటం న్యాయసమ్మతం కాదు. కనుక తమరు జోక్యం చేసుకొని 1/5 సర్వే నెంబర్‌ను తక్షణం 22–ఎ పరిధినుండి డీనోటిఫై చేయాలని ఆదేశాలు జారీ చేయాలని కోరుతున్నాను.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి